# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 1 మే 2025 | పేజీలు 8







- ఎర్రమంజిల్ నుండి తెలంగాణ జిల్లాల కలెక్టర్‌లతో మంత్రి వీడియో సమావేశం..
- ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మార్గదర్శకం..
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- పౌర సరఫరాల విధివిధానాలు వివరించిన ఆ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్..
- వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పాల్గొన్నారు..
- రానున్న 15-20 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లపై అధికార యంత్రాంగం అప్రమత్తం ఉండాలి..

# యాసంగి ధాన్యం కొనుగోళ్లను..
# కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

### వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 30:** యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని..! రానున్న 15-20 రోజులు ధాన్యం కొనుగోళ్లు ఉధృతంగా ఉంటాయి కనుక..! ఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.. బుధవారం ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో సమావేశం నిర్వహించారు..ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్‌లకు మార్గదర్శకం చేశారు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ రూపొందించిన విధి విధానాలను, ఆ శాఖ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ వివరించారు.. అనంతరం ధాన్యం కొనుగోళ్లు సునిశితమైన అంశంగా పేర్కొంటూ, ఆయా జిల్లాల కలెక్టర్‌లలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగ కుండా చూసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు..

-3లో

# రాహుల్ డిమాండ్‌తోనే..
# కులగణనకు కేంద్రం ఒప్పుకుంది




**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ డిమాండ్ తోనే దేశ వ్యాప్తంగా కులగణనకు కేంద్రం ఒప్పుకుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ ప్రజల అభిప్రాయాన్ని రాహుల్ గాంధీ ఒక్కరే గుర్తించారని చెప్పారు. భారత్ జోడో యాత్రలో ప్రజల అభిప్రాయం మేరకే రాహుల్ గాంధీ కులగణన డిమాండ్ చేశారన్నారు. కులగణనకు అంగీకరించిన ప్రధానికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు రేవంత్. కులగణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ విజయమని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు అన్నారు.

బుధవారం ( ఏప్రిల్ 30 ) జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలోనే జనాభా లెక్కలు జరగబోతున్నాయని అందులోనే కుల గణన కూడా చేయనున్నట్లు కేంద్రమంత్రిఅశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీ దలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు తీశారు. ఆ తర్వాత పదేళ్లకు అంటే.. 2021లో మళ్లీ జన గణన జరగాల్సి ఉంది. ఆ సమయంలో కరోనా రావటంతో వాయిదా వేశారు. 2025లో జనాభా లెక్కలు లెక్కించాల్సి ఉంది. ఈ క్రమంలోనే జనాభా లెక్కల్లోనే కుల గణన చేపట్టాలని.. ఏ కులం వాళ్లు ఎంత మంది ఉన్నారో తీసుకోవాలంటూ.. కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ వస్తుంది. కాంగ్రెస్ డిమాండ్ కు అనుగుణంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే కుల గణన చేపట్టారు. ఈ రిపోర్ట్ ఆమోదించాలని కేంద్రానికి పంపించారు. దేశ వ్యాప్తంగా జన గణనతోపాటు.. కుల గణన చేపట్టాలన్న కాంగ్రెస్ డిమాండ్ కు.. ఇప్పుడు కేంద్రం ఓకే చెప్పింది. జన గణన ఎప్పుడు చేపడితే అప్పుడు.. అదే డేటాలో.. కుల గణన కూడా ఉంటుందని వెల్లడించింది కేంద్ర ప్రభుత్వం.



-4లో

# కుల గణనపై నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- ఇది రాహుల్, రాష్ట్ర కాంగ్రెస్, తెలంగాణ ప్రభుత్వ విజయం
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం, సీతక్క, సురేఖ

-4లో

# గ్రూప్-1 వ్యవహారంపై టీజీపీఎస్సీ
# చైర్మన్‌కు బండి సంజయ్ లేఖ

- వారం రోజుల్లోగా సమగ్ర సమాచారం ఇవ్వాలని చైర్మన్‌కు విజ్ఞప్తి
- పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ అభ్యర్థుల ఆందోళన
- తమ సందేహాలు నివృత్తి చేయాలని బండి సంజయ్‌ను కోరిన పలువురు అభ్యర్థులు
- అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు స్పందించిన బండి సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై నెలకొన్న వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ పరీక్షల నిర్వహణ తీరుపై సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లోగా అందించాలని కోరుతూ ఆయన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షల ప్రక్రియలో అవకతవకలు, లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ అభ్యర్థులు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

# 'ఆర్ఐ'ల బదిలీ సరే..!
# 'తహశీల్దార్'ల ట్రాన్స్‌ఫర్‌లు ఎప్పుడు..?

### మూడు మండలాల 'ఎమ్మార్వో'ల బదిలీపై ప్రశ్నించిన ఆకులసతీష్..

- దుండిగల్ ఆర్ఐ అన్వేష్ మూడు చింతల పల్లికి బదిలీ..
- అక్కడ ఆర్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రజనీకాంత్ దుండిగల్‌కి..
- తహశీల్దార్‌ల సహకారంతోనే భూ కబ్జాలు అంటూ సతీష్ ఆరోపణ..
- బదిలీ చేయాల్సింది 'ఆర్ఐ'లను కాదు..! తహశీల్దార్‌లను అంటూ సతీష్ విమర్శలు..
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి విధుల్లో కొనసాగుతున్న ముగ్గురు ఎమ్మార్వోలు..
- ప్రభుత్వాలు మారినా పాత అధికారులే కొనసాగటంపై అనుమానాలు..?

-2లో






# 'ఆర్ఐ'ల బదిలీ సరే..! 'తహశీల్దార్'ల ట్రాన్స్‌ఫర్‌లు ఎప్పుడు..?

## మూడు మండలాల 'ఎమ్మార్వో'ల బదిలీపై ప్రశ్నించిన ఆకులసతీష్..



అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా..! తమకు అనుకూలంగా వ్యవహరించే అధికారులను విధులోకి తీసుకోవడం అందరికీ తెలిసిన నగ్న సత్యం.. అయితే కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండలాల తహశీల్దార్‌లు సుదీర్ఘంగా విధుల్లో ఉన్నవారు కూడా ఉన్నారు..! అదేవిధంగా ఎన్నికల ముందు బాధ్యతలు తీసుకున్న అధికారులు కూడా కొనసాగుతున్నారు..! అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తరువాత, కొందరు ఆర్ఐ లను, డిప్యూటీ తహశీల్దార్‌లను మాత్రమే బదిలీ చేసిన ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోలకి బదిలీలు లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.. మరోవైపు ఈ రెండు ఎన్నికలు ముగిశాక, మూడు మండలాల తహశీల్దార్‌ల బదిలీ ప్రస్తావన నేటికీ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 30:**

- దుండిగల్ ఆర్ఐ అన్వేష్ మూడు చింతల పల్లికి బదిలీ..
- అక్కడ ఆర్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రజనీకాంత్ దుండిగల్‌కి..
- తహశీల్దార్‌ల సహకారంతోనే భూ కబ్జాలు అంటూ సతీష్ ఆరోపణ..
- బదిలీ చేయాల్సింది 'ఆర్ఐ'లను కాదు..! తహశీల్దార్‌లను అంటూ సతీష్ విమర్శలు..
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి విధుల్లో కొనసాగుతున్న ముగ్గురు ఎమ్మార్వోలు..
- ప్రభుత్వాలు మారినా పాత అధికారులే కొనసాగటంపై అనుమానాలు..?


ఆకుల సతీష్.. నిజాంపేట్ కార్పోరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు..

మార్చాల్సింది గిర్దావర్లను కాదు.. కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మూడు మండలాల ఎమ్మార్వోలను తక్షణమే మార్చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. దుండిగల్ మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అన్వేష్‌తో పాటు జిల్లాలోని మరికొందరు ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ లను బదిలీ చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు మంగళవారం జారీచేసిన ప్రొసీడింగ్‌పై ఆకుల సతీష్ తీవ్రంగా స్పందించారు.. అసలు మార్చాల్సింది కింది స్థాయి అధికారులను కాదని, మూడు మండలాల తహశీల్దార్‌లను బదిలీ చేయాలని సతీష్ ఆరోపించారు.. ప్రభుత్వ భూముల కబ్జాలో తహశీల్దార్‌లు కీలకంగా సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బదిలీపై వచ్చిన తహశీల్దార్‌లే, కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటికీ విధుల్లో కొనసాగటంపై ఆకుల సతీష్ అనుమానాలు వ్యక్తం చేశారు..




ప్రభుత్వాలు మారినా భూ కబ్జాలు ఆగడం లేదని..! అందుకు కారణం రెవెన్యూ యంత్రాంగమేనని ఆరోపించారు.. మూడు మండలాల్లోనూ, గతంలో బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌లనే విధుల్లో కొనసాగించడంపై..! స్థానిక కాంగ్రెస్ నేతలే సమాధానం చెప్పాలని సతీష్ అన్నారు.. భూ కబ్జాలకు సహకరించడానికే ముగ్గురు ఎమ్మార్వోలకు బదిలీ చేయడం లేదని ఆరోపించారు.. ఆర్ఐ బదిలీ వెనుక, ఓ కాంగ్రెస్ నేతకు చెందిన నిర్మాణాలు కూల్చివేతలు కారణమని ఆరోపణలు వస్తున్నాయని సతీష్ అన్నారు..

- ఎర్రమంజిల్ నుండి తెలంగాణ జిల్లాల కలెక్టర్‌లతో మంత్రి వీడియో సమావేశం..
- ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మార్గదర్శకం..
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- పౌర సరఫరాల విధివిధానాలు వివరించిన ఆ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహన్..
- వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పాల్గొన్నారు..
- రానున్న 15-20 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లపై అధికార యంత్రాంగం అప్రమత్తం ఉండాలి..



వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు..

# యాసంగి ధాన్యం కొనుగోళ్లను... కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..


మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 30:** యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని..! రానున్న 15-20 రోజులు ధాన్యం కొనుగోళ్లు ఉధృతంగా ఉంటాయి కనుక..! ఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.. బుధవారం ఎర్రమంజిల్ కాలనీ పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో సమావేశం నిర్వహించారు.. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్‌లకు మార్గదర్శకం చేశారు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ రూపొందించిన విధి విధానాలను, ఆ శాఖ  శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహన్ వివరించారు.. అనంతరం ధాన్యం కొనుగోళ్లు సునిశితమైన అంశంగా పేర్కొంటూ, ఆయా జిల్లాల కలెక్టర్‌లలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగ కుండా చూసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు..




### అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

రానున్న 15-20 రోజులు ధాన్యం కొనుగోళ్లు ఉధృతంగా ఉంటాయని, ఆ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు.. గోడౌన్ లు అందుబాటులో లేని చోట అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు.. 54.89 లక్షల ఎకరాల్లో రబీ సాగు 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉంటుందని మంత్రి అంచనా వేశారు.. 70.13 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు..

అందుబాటులో సరిపడా గన్నీ బ్యాగులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..

### తెలంగాణ వ్యాప్తంగా 8,381 కొనుగోలు కేంద్రాలు..

ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయనున్నట్లు మత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.. 2021-22 ను పోల్చి చూస్తే ఈ రబీ సీజన్‌లో అదనంగా 1,772 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు చేయాలన్నారు.. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమచేయాలని మంత్రి తెలిపారు.  ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, సివిల్ సప్లై    అధికారి సుగుణబాయి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, సిపిఓ  శేఖర్, తదితరులు పాల్గొన్నారు..

## గ్రూప్-1 వ్యవహారంపై టీజీపీఎస్సీ చైర్మన్‌కు బండి సంజయ్ లేఖ

- మొదటి పేజీ తరువాయి

గ్రూప్-1 పరీక్షల విషయంలో తమకు అనేక సందేహాలున్నాయని, అవినీతి, అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు అభ్యర్థులు ఇటీవల బండి సంజయ్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకున్న బండి సంజయ్, ఈ మేరకు టీజీపీఎస్సీకి లేఖ రాశారు. అభ్యర్థులు లేవనెత్తిన ప్రధాన సందేహాలను, ఆరోపణలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను వారం రోజుల్లోగా అందజేయాలని టీజీపీఎస్సీ చైర్మన్‌ను కోరారు.

## వైఎస్ షర్మిలా రెడ్డిని అడ్డుకున్నచ పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** నన్నెందుకు హౌజ్ అరెస్ట్ చేశారో సమాధానం చెప్పాలి. ఒక పార్టీ అధ్యక్షురాలి మీద ఈ జులుం ఏంటని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. చంద్రబాబు గారు, హెూం మంత్రి అనిత గారు సమాధానం చెప్పాలి. మరావతి మన రాజధాని. రాజధాని ఎలా ఉందో చూడటం తప్పా ? అమరావతి మీద రీసెర్చ్ చేయాలని అనుకోవడం తప్పా ? అమరావతి క్యాపిటల్ కమిటీ ఒక కాంగ్రెస్ పార్టీ నుంచి వేశాం. కమిటీ తరుపున అమరావతి విజిటి చేద్దాం అనుకున్నాం. ఒక కమిటీ వేస్తేనే మీకు ఇంత భయమా? అమరావతి రాజధాని లో ఏం దాచాలని అనుకుంటున్నారు? పార్టీ ఆఫీసుకి వెళ్ళి అక్కడ యాక్షన్ ప్లాన్ డిస్కస్ చేద్దాం అనుకున్నామని అన్నారు.

పార్టీ ఆఫీసుకి వెళ్లడానికి ఆడుకోవడం ఎంత వరకు న్యాయం ? ఈ నెల 2 న మోడీ వస్తున్నాడు. మోడీ నీ డిమాండ్ చేయాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. వాటి మీద మాట్లాడే హక్కు మాకు లేదా ? ఇదేనా కూటమి వైఖరి నా ? నా ఇంటి ముందు ఇంత సెక్యూరిటీ ఎందుకు ? నేను లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం సృష్టించడం లేదు. రాజధాని కి అన్యాయం చేసింది ఎవరు ? మేము కమిటీ వేసుకుంటేనే మీకు భయం ఎందుకు ? మేము ప్రొటెస్ట్ చేయాలని అనుకుంటే చంపేస్తారా ? దేనికి వాడుతున్నారు పోలీస్ వ్యవస్థను ? పోలీసులతో మీరు గులాం గిరి చేయాలని అనుకుంటున్నారా. నా మీద ఇంటి వద్ద పోలీసులు చేయి వేశారు. ఇదేనా మహిళలను ట్రీట్ చేసే విధానం. ధర్నాలు,ప్రొటెస్ట్ చేసే హక్కు నాకు లేదా ? మీరు నియంతలు కాదు గుర్తు పెట్టుకోండి. ఇప్పటికే మహిళల మీద అత్యాచారాల్లో రాష్ట్రం 3 వ స్థానం లో ఉంది. ఇలాంటి అంశాల మీద మీరు ఫోకస్ చేయండని అన్నారు.

# కుల గణనపై నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**ఇది రాహుల్, రాష్ట్ర కాంగ్రెస్, తెలంగాణ ప్రభుత్వ విజయం**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం, సీతక్క, సురేఖ**






**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జన గణనలో భాగంగా కుల గణన కూడా జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల కాంగ్రెస్ నేతలు, మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆలస్యంగానైనా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఇది ఏడాదిన్నరలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా చేసుకొని కులగణనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో... నాయకులు వి.హనుమంతరావు, మధుయాస్కీగౌడ్‌లు బుధవారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో ఈ అంశంపై స్పందించారు. 'కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు విన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని భావించారు. రాహుల్‌గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కుల గణన చేసి యావత్తు దేశం దృష్టిని ఆకర్షించింది. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని, దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇప్పుడు కేంద్రం దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని నిర్ణయం తీసుకున్నదంటే అది కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఘన విజయం. కేంద్రం కోరితే కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది' అని పేర్కొన్నారు.

## మునుగోడులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** మునుగోడు మండల కేంద్రంలో నూతంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయం లో రాజగోపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డిమాట్లాడుతూ కార్యాలయం ప్రారంభించిన మొదటి రోజే ఇందిరమ్మ గృహాల మంజూరు అంశంపై నియోజకవర్గ నాయకులతో చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిజమైన నిరుపేదల లబ్ధిదారులుగా గుర్తించాలి వాళ్ళకే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది మునుగోడు ప్రజల ఇల్లు. ఇది ఒక పార్టీ సంబంధించింది కాదు ఒక వ్యక్తికి సంబంధించిది కాదు. ఇది మన అందరి ఆస్తి. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందించడానికి సమస్యలు బాధలు చెప్పుకోవడానికి వేదిక ఇదని అన్నారు.



# ఎండ వేడికి బైకు నుంచి కింద పడ్డ వృద్ధుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** వేసవి తాపాన్ని తట్టుకోలేక ద్విచక్ర వాహనం పై నుండి స్పృహ తప్పి పడిపోయి గాయాలపాలైన వృద్ధుడిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాపాడి ఆసుపత్రికి తరలించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. డైమండ్ పాయింట్ వద్ద అధికారిక కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో విష్ణు కుమార్ అనే వృద్ధుడు ద్విచక్ర వాహనంపై నుండి ఒక్కసారిగా కింద పడిపోయాడు. గాయలపాలై రహదారిపై పడి ఉన్న వృద్ధుడిని గమనించిన

ఎమ్మెల్యే హుటాహుటిన అతని వద్దకు వెళ్ళారు. వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించి ఆయనను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించిన అనంతరం ఎమ్మెల్యే అక్కడ నుండి వెళ్ళిపోయారు. మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే పనితీరును అందరూ ప్రశంసించారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్




హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం నాడు యాసంగి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు మంత్మరి మార్గదర్శనం చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖా రూపొందించిన విధి విధానాలను పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ వివరించారు.

మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సునిశితమైన అంశం,ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎటువంటి అవాంతరాలు కలుగ కుండా చూసుకోవాలి. రానున్న 15-20 రోజులు ధాన్యం కొనుగోళ్లు ఉధృతంగా ఉంటాయి. ఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. గోడౌన్ లు అందుబాటులో లేని చోట అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తరలించాలి. 54.89 లక్షల ఎకరాల్లో రబీ సాగు చేసారు. 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా . 70.13 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు వున్నాయి. అందుబాటులో సరిపడా గన్నీ బ్యాగులు వున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం. ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. 2021-22 ను పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,772 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు వుంటాయి. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతాయని మంత్రి అన్నారు.

# అప్పన్నస్వామి చందనోత్సవం ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

### బాధిత కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



హైదరాబాద్ పెన్ పవర్:న్యూ డిల్లీ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడకూలడంతో ఏడు మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున అందజేయనున్నట్లు వెల్లడించారు.అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు. స్వామి నిజరూపాన్ని దర్శించుకునేందుకు తరలివచ్చిన రాత్రి భక్తులు అక్కడే బస చేశారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో నిద్రిస్తున్న భక్తులపై గోడ కూలింది. ఈ ఘటనలో ఏడు మంది మృతి చెందారు.

## మే 12న అన్నమయ్య కళాక్షేత్రంలో హరినామ సంకీర్తన

అన్నవరం ఏప్రిల్ 30

బీ మే 12న అన్నమయ్య జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్రంలోని గోపాల్ బాబా ఆశ్రమంలో 10 నుంచి 12 గంటల వరకు వెంకటేశ్వర స్వామి నామస్మరణ చేయాలని రాష్ట్ర జిల్లా స్థాయి సమన్వయకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామీజీ తెలిపారు.. ఈ సందర్భంగా తిరుపతి అనుబంధ క్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి భక్తుల విన్నవించారు.తిరుమల కొండపై కూల్చివేసిన అన్నమాచార్యుల విగ్రహం హనుమంతుని విగ్రహం అన్నమయ్య విగ్రహం తిరిగి పనులు నిర్మించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి ఇవి నెరవేర్చాలని అన్నమయ్య జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి నామ స్మరణ చేయడం జరుగుతుందని తెలిపారు.

## టెన్త్ లో 92.78 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్, ఏప్రిల్ 30, (న్యూస్ పల్స్): తెలంగాణలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన పదవ తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం టెన్త్ ఫలితాలు విడుదల చేశారు. ఈ ఏడాది టెన్త్ ఫలితాలలో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రకటించారు.

పదవ తరగతి రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతము 92.78

బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 91.32 %, బాలికల ఉత్తీర్ణతా శాతము 94.26 %

బాలికలు, బాలుర కంటే 2.94% అధికంగా ఉత్తీర్ణత సాధించారు.

ప్రైవేట్ విద్యార్థులు:

పదవ తరగతి ప్రైవేటు విద్యార్థుల ఉత్తీర్ణతా శాతము 57.22 %

బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 55.14 %, బాలికల ఉత్తీర్ణతా శాతము 61.70 %

బాలికలు, బాలుర కంటే 6.56 % అధికంగా ఉత్తీర్ణత సాధించారు.

రెగ్యులర్ విద్యార్థులు

ఈ సంవత్సరము 4,629 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించినవి. 02 పాఠశాలలు సున్నా శాతము ఫలితాలు పొందాయి. తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.79% తో అత్యధిక ఉత్తీర్ణతా శాతము పొందినాయి.

గురుకులాల్లో 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఆశ్రమ పాఠశాలల్లో 95 శాతం విద్యార్థులు, అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో 94.12 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. గత ఏడాదితో పోల్చితే ఈ

సారి 1.47 శాతం మంది విద్యార్థులు అధికంగా ఉత్తీర్ణత సాధించారు.

టెన్త్ ఫలితాలలో ఈసారి కొన్ని మార్పులు చేర్పులు చేపట్టారు. ఏడాది టెన్త్ క్లాస్ ఫలితాలలో జిపిఏ విధానాన్ని తొలగించి, సబ్జెక్టుల వారీగా మార్కుల గ్రేడ్లు ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరీక్షల విభాగం

కన్వీనర్ కృష్ణారావు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాస్ అని, కాని విద్యార్థులకు ఫెయిల్ అని టెన్త్ క్లాస్ మార్కులు మేము పై ఇవ్వనున్నారు.

మొత్తం ఆరు సబ్జెక్టులు కాదా ఒక సబ్జెక్టుకు మొత్తం 100 మార్కులు ఉంటాయి. రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్నల్ కు 20 మార్కులు చొప్పున కేటాయించారు. హిందీ సబ్జెక్టులో రాత పరీక్షలో 16 కాగా, సబ్జెక్ట్ పాస్ మార్కులు 20.. మిగిలిన ఐదు సబ్జెక్టుల్లో రాత పరీక్షలో 28 మార్కులు, ఓవరాల్‌గా సబ్జెక్టు పాస్ మార్కులు 35 అని తెలిపారు. ఎయిడెడ్, జబిపీ, గవర్నమెంట్ స్కూల్స్ రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 92.78% కుంటేతక్కువ ఉత్తీర్ణత సాధించాయి. రాష్ట్ర రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ రెడిడెన్షియల్, గిరిజన సంక్షేమం, మైనారిటీ రెసిడెన్షియల్, మోడల్ స్కూల్లు, ఆశ్రమ పాఠశాలలు, %ఖ+దీ౦% ప్రైవేట్ స్కూళ్లురాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించాయి. ఈ ఏడాది పరీక్షల నుంచే టెన్త్‌లో ఇంటర్నల్స్ రద్దు చేయాలని భావించారు. కానీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆలస్యం కావడంతో ఈ ఏడాదిఇంటర్నల్స్ కొనసాగించారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్నల్స్ ఉండవు. మొత్తం 100 మార్కులు రాత పరీక్షతోనే కేటాయించనున్నారు.

## కాటేపల్లిలో గ్రామస్థుల ధర్నా

**యాదాద్రి భువనగిరి: పెన్ పవర్:** మోటకొండూరు మండలం, కాటేపల్లి లోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ ముందు బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మంగళవారం నాడు నిన్న ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించి సందీప్, దేవీ చరణ్, నరేష్ అనే ముగ్గురు కార్మికులు మృతి చెందారు. మహేందర్, శ్రీకాంత్, లింగస్వామి, మహేష్, శ్రీకాంత్ అనే కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కార్మికులు హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పేలుడుకు యాజమాన్య నిర్లక్ష్యమే కారణమంటూ.. కంపెనీ ముందు బాధిత కుటుంబాలు ఆందోళనకుయ దిగారు.

## బీజేపీ నిరసన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం నగరంలోని హవేలీ వద్ద బీజేపీ నాయకులు రోడ్డు పై పాకిస్తాన్ జెండాను అతికించి తొక్కి నిరసనకు దిగారు. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేసారు. ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కల్లార అంటూ హెచ్చరించారు. న్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు పాల్గొన్నారు..

## కొనసాగుతున్న పోలీసుల కూంబింగ్

**ములుగు: పెన్ పవర్:** కర్రెగుట్టల్లో గుహను పోలీసులు గుర్తించగానే, మావోయిస్టులు తమ అడ్డా మార్చినట్లుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కర్రెగుట్టల్లో రెండు బేస్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటుగా గుండిపర్తి గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేశారు. కర్రెగుట్టలపై 9వ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగింది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టల పైకి పోలీసు బలగాలు భారీగా వెళుతున్నాయి. బేస్ క్యాంప్ కోసమే బలగాలు ,ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా తరలిస్తున్నారు.

## డయాగ్నోస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద

**మేడ్చల్: పెన్ పవర్:** సుచిత్ర సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్ప్రింట్ డయాగ్నొస్టిక్ సెంటర్ 6వ బ్రాంచ్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతు కుటుంబంలో జన్మించిన బ్రహ్మానందరెడ్డి తమ పిల్లలను డాక్టర్లు గా తీర్చిదిద్ది ప్రజా శ్రేయస్సు కోసం డయాగ్నో సెంటర్లు ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు.

స్ప్రింట్ డయాగ్నొస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. భరత్ రెడ్డి మాట్లాడుతూ...హైదరాబాద్ నగరంలో 6వ బ్రాంచ్ సూచిత్రలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని,మిగితా వాటితో పోల్చుకుంటే కచ్చితమైన టెస్టులను,తక్కువ ఖర్చుతో ప్రజలకు అందించడమే లక్ష్యంగా గత కొన్నేళ్లుగా తమ డయజ్ఞోస్టిక్ సెంటర్ ముందుకు సాగుతుందని అన్నారు.

# రేప్ చేసిన అమ్మాయితో జైల్లోనే పెళ్లి



**భువనేశ్వర్, ఏప్రిల్ 30, పెన్ పవర్:** ఆ యువకుడు అత్యాచార కేసులో నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం అరెస్ట్ అయి జైల్లో ఉండగా.. అతడు తన తప్పును తెలుసుకున్నాడు. ముఖ్యంగా బాధితురాలినే పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకున్నాడు. ఇదే విషయాన్ని అక్కడి జైలు అధికారులకు చెప్పగా, అమ్మాయి తల్లిదండ్రులు కూడా ఒప్పుకున్నారు. దీంతో జైలునే పెళ్లి మండపంగా మార్చేసి.. అక్కడే వీరిద్దరికీ వివాహం జరిపించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, పోలీసుల నడుమే.. నిందితుడు బాధితురాలి మెడలో మూడు ముళ్లు వేశాడు. ఆపై వధువు అత్తారింటికి వెళ్లగా.. వరుడు మాత్రం జైలుకి వెళ్లాడు.

ఒడిశాలోని గంజాం జిల్లా గొచ్చబడి ప్రాంతానికి చెందిన 26 ఏళ్ల సూర్యకాంత్ బెహెరా.. అదే ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల యువతిని ప్రేమిస్తున్నానంటూ వెంట పడ్డాడు. నీకోసం ఏమైనా చేస్తానని చెబుతూ.. ఆమె చుట్టూనే తిరిగాడు. ఆమెకు కూడా ఇతడు నచ్చగా ఓకే చెప్పింది. ఇక ఆపై ఇద్దరూ కలిసి చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. ఎలాగూ పెళ్లి చేసుకుంటాం కదా అని శారీరకంగా కూడా కలిశారు. ఇలా చాలా సార్లే చాటుమాటుగా కలుస్తూ ఎంజాయ్ చేయగా.. ఎన్నాళ్లు ఇలాగే ఉంటామని యువతి పెళ్లి చేసుకుందామని అడిగింది. కానీ సూర్యకాంత్ మాత్రం పెళ్లి వద్దని తెగేసి చెప్పాడు. నిన్ను చేసుకోనంటూ వివరించాడు. దీంతో ఆ అమ్మాయి షాక్ అయ్యింది.శారీరకంగా వాడుకున్న తర్వాత పెళ్లికి నో చెప్పడాన్ని జీర్ణించుకోలేకపోయిన ఆమె తన తల్లిదండ్రులకు విషయం చెప్పింది. పెళ్లంటూ చేసుకుంటే అతడినే చేసుకుంటానని వివరించింది. తప్పు చేసింది అతడే కాబట్టి శిక్ష కూడా అతడికే పడాలని 2024 నవంబర్ నెలలో పోలీసులను ఆశ్రయించింది. తనకు సూర్యకాంత్ చేసిన అన్యాయం గురించి వివరించి అత్యాచారం కింద కేసు పెట్టింది. దీంతో పోలీసులు సూర్యకాంత్ బెహరాను అరెస్ట్ చేశారు. కోడెలలోని సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచారు. ఇప్పటికీ అతడు అక్కడే ఉండగా.. అతడి తల్లిదండ్రులు మాత్రం కుమారుడు జైల్లో ఉండడాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేకపోయారు. ఈక్రమంలోనే సూర్యకాంత్‌ని కలిసి.. నువ్వు చేసింది తప్పే కాబట్టి ఆ అమ్మాయినే పెళ్లి చేసుకో అని వివరించారు.ఇక చేసేదేమీ లేక తల్లిదండ్రులు చెప్పినట్లుగా బాధితురాలినే పెళ్లి చేసుకుంటానని సూర్యకాంత్ వివరించాడు. దీంతో అతడి తల్లిదండ్రులు బాధితురాలి ఇంటికెళ్లి మాట్లాడారు. మీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు, కేసు వాపసు తీసుకోమన్నారు. అయితే వారిపై నమ్మకం లేని అమ్మాయి తల్లిదండ్రులు పెళ్లయ్యాకే కేసు వెనక్కి తీసుకుంటామన్నారు. దీంతో జైల్లోనే పెళ్లి జరిపిద్దామని రాజీకి వచ్చారు. ఇదే విషయాన్ని అక్కడి జైలు అధికారులకు చెప్పగా.. వారు కూడా పెళ్లి జరిపించడానికి ఓకే చెప్పారు. జైల్లోనే వివాహం ఉంటుందని.. ఏర్పాట్లన్నీ తామే చేస్తామన్నారు. ఇలా మంగళవారం రోజు వీరి పెళ్లికి అన్ని ఏర్పాట్లు పూర్తవ్వగా.. వధువు సహా ఆమె తల్లిదండ్రులు, వరుడి తల్లిదండ్రులు జైలుకి వచ్చారు.అప్పటికే ఏర్పాట్లన్నీ చేసి ఉండగా.. పోలీసులు,తల్లిదండ్రుల ఎదుటే సూర్యకాంత్ బాధితురాలి మెడలో తాళి కట్టాడు. ఆపై జైలు అధికారులు సహా తల్లిదండ్రుల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. ఇలా వీరిద్దరి పెళ్లి అయిపోగా.. సూర్యకాంత్ జైలుకి వెళ్లగా.. అమ్మాయి మాత్రం అత్తారింటికి వెళ్లింది. త్వరలోనే తమ కుమారుడు జైలు నుంచి బయటకు వచ్చి.. తన కోడలితో కలిసి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తాడని, పిల్లాపాపలతో హాయిగా ఉంటాడని సూర్యకాంత్ తండ్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

# జూలై 13 నుంచి బోనాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఆషాఢమాస బోనాలు జూన్ 26వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. అదే రోజు గోల్కొండ శ్రీ జగదాంబిక మహాంకాళి అమ్మవారికి తొలిబోనం రాష్ట్ర ప్రభుత్వం తరపునసమర్పించనున్నారు. జులై 13న సికింద్రాబాద్ మహాంకాళి(లష్కర్), అదే నెల 20న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాలు జరగనున్నాయి.ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదలచేశారు.నెలరోజుల పాటు జరగనున్న బోనాల ఉత్సవాలు..జూన్ 26న ప్రారంభం అయ్యి.. జూలై 24 న ముగుస్తాయని దేవదాయ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 26న గోల్కొండఅమ్మవారికి మొదటి పూజతో ఆషాఢ బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రెండవ పూజ జూన్ 29న, మూడవ పూజ జూలై 3న , నాల్గవ పూజ అదే నెల అనగా జూలై 6న , 5వ పూజ జూలై 10వ తేదీన, 6వపూజ13న, ఏడవ పూజ17న, ఎనిమిదో పూజ 20వ తేదీన జరగనున్నాయి. చివరగా జూలై 24న 9వ పూజ తరువాత బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.బోనాల పండుగ 19వ శతాబ్దంలో అనగా 1813 ప్రాంతంలో హైదరాబాద్ రాష్ట్రంలో ప్రారంభమైందని నమ్ముతారు. ఒక కథనం ప్రకారం, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఒకసారి తీవ్రమైన ప్లేగు వ్యాధి వ్యాపించింది. అప్పుడు ఉజ్జయినిలో ఉన్న హైదరాబాద్ సైనిక దళంమహాకాళి అమ్మవారిని తమ ప్రజలను కాపాడమని ప్రార్థించింది. ఒకవేళ ప్లేగు తగ్గిపోతే హైదరాబాద్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని మొక్కుకున్నారు. ప్రజల నమ్మకం ప్రకారం, ప్లేగు వ్యాధి తగ్గిపోయింది, ఆ తరువాత సైనికులు తిరిగి వచ్చి వారు ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి విగ్రహాన్ని స్థాపించారు. అప్పటి నుండి బోనాలు జరుపుకోవడం ఒక సంప్రదాయంగా మారింది.

# ఆర్జీ -2 ఏరియా లో 219 శాతం బొగ్గు ఉత్పత్తి ...

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్జీ2 ఏరియా సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను తెలియ జేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరము ఏప్రిల్ మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 2,28,400 టన్నులకు గాను 4,99,990 టన్నులు (219%) మరియు ఓబీ వెలికితీతలో 55,00,000 క్యుబిక్ మీటర్లగాను 60,41,495 క్యూభిక్ మీటర్లతో 110 % ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో ఓసిపి-3 సిహెచ్ పి నుండి 8,95,936 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు.




రాబోయే వర్షా కాలంలో బొగ్గు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుండే ప్రణాళికతో ముందుకు వెళ్ళడం జరుగుతుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో ముందుగానే వార్షిక లక్ష్యాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్ళుతున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. వేసవి కాలంలో ఉద్యోగుల ఆరోగ్యం కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఉల్లిగడ్డలు మరియు మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరుగుతుందని, ఉద్యోగుల సంక్షేమములో బాగంగా మన సంస్థ ఛైర్మన్ %ఆ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం చొరవతో సెక్టార్ 3 సింగరేణి హై స్కూల్ 8 ఇంక్లైన్ కాలనీ లో సిబిఎస్ఇ సెలబస్ ను అనుమతులు లభించయని, పోతన కాలనీలో కమ్యూనిటీ హాల్, వాకింగ్ ట్రాక్ మరియు గ్రందాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఛైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జిఎం ఎం.రాముడు, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురలీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నుంచే కశ్మీరీయేతరులపై దాడికి హసీం మూసా ప్లాన్..!

**నిఘా వర్గాల దర్యాప్తులో కీలక సమాచారం..!**

**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్తానీ ఉగ్రవాదులు హాషిం మూసా అలియాస్ సులేమాన్, అలీభాయ్ ప్రేమం ఉందని నిఘావర్గాల దర్యాప్తులో తేలింది. హాషిం మూసా పాకిస్తాన్ ప్రత్యేక దళాల్లో పారా కమాండోగా చేయగా.. ప్రస్తుతం నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాలో సభ్యుడిగా పని చేస్తున్నాడు. గత సంవత్సరం అక్టోబర్‌లో గందర్బల్, బారాముల్లా దాడుల్లో సైతం అతని హస్తం ఉన్నది. అయితే, డిసెంబర్ నుంచే కశ్మీర్‌లో కశ్మీరీయేతరులపై భారీ దాడికి ప్రణాళిక వేస్తున్నట్లుగా నిఘా సంస్థల విచారణలో గుర్తించింది. మూసాకు పాకిస్తాన్ భద్రతా దళాలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న నేపథ్యంలో పాకిస్తాన్ సైన్యంలోని స్పెషల్ సర్వీస్ గ్రూప్ (%జూ+%) భారత్‌పై దాడులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో పారా కమాండోగా ఉన్న మూసాను లష్కరేలో చేర్చుకున్నది. 2024 అక్టోబర్‌లో గగన్‌గిర్, బారాముల్లాలోని జరిగిన ఉగ్రవాద దాడుల్లో మూసా పాల్గొన్నాడు. ఆ సమయంలో గగన్‌గిర్‌లో ఆరుగురు స్థానికేతరులు, ఓ వైద్యుడిని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. బూటాపాత్రిలో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఇద్దరు ఆర్మీ పోర్టర్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనలో పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు జునైద్ అహ్మద్, అర్బాజ్ మీర్ పేర్లు తెరపైకి వచ్చాయి. వీరిద్దరిని గతేడాది నవంబర్, డిసెంబర్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా బలగాలు హతమార్చాయి. అప్పటి నుంచి మూసా కశ్మీర్ లోయలో భారీ దాడి చేయాలని ప్రణాళిక రూపొందించాడు. ఓవర్‌గ్రౌండ్ వర్కర్‌ని (%జా+ఔం%) అంటే పహల్గాం దాడి తర్వాత అదుపులోకి తీసుకున్న ఉగ్రవాదుల స్థానిక సహచరులను విచారిస్తున్న సమయంలో ఈ విషయం వెల్లడైంది. కశ్మీర్ ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ లాజిస్టిక్స్, నిఘా ఏర్పాటు చేసి ఉగ్రవాదులకు సహకారం అందించారు. గతంలో మూసా కశ్మీర్‌లో జరిగిన అనేక దాడుల్లో కూడా పాత్ర పోషించాడు. 2024 అక్టోబర్‌లో కశ్మీర్‌లోని గందర్బల్‌లోని గగన్‌గిర్‌లో జరిగిన దాడిలోనూ పాల్గొన్నాడు. దాడుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఓ వైద్యుడు సైతం ప్రాణాలు కోల్పోయాడు. బారాముల్లాలోని నిర్వహించిన దాడిలో ఇద్దరు ఆర్మీ సిబ్బంది, ఇద్దరు ఆర్మీ పోర్టర్లు మరణించారు. ఈ దాడిలో మూసా పాత్ర పోషించాడు.పహల్గామ్ దాడిలో పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ప్రమేయానికి మూసాకి ఉన్న సైనిక సంబంధాలే రుజువని భారత భద్రతా, నిఘా సంస్థలు విశ్వసిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలో పాకిస్తాన్ %జూ+% కమాండో ప్రమేయం వెలుగులోకి రావడం ఇదే మొదటిసారి కాదు. వాస్తవానికి ఎస్ఎస్‌జీ పారా కమాండోలకు కఠినమైన శిక్ష ఉంటుంది. దాడులకు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉంటారు. అధునాతన ఆయుధాలను సైతం ఉపయోగించగల సామర్థ్యం ఉంటుంది. మూసాకు పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన మరో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులైన జునైద్ అహ్మద్ భట్, అర్బాజ్ మీర్ దాడుల్లో పాల్గొన్నారు. కానీ, ఈ ఇద్దరు నవంబర్, డిసెంబర్ 2024లో భద్రతా దళాలతో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మరణించారు. ఈ ఇద్దరు ఉగ్రవాదుల హత్య మూసా కశ్మీర్‌యేతర వ్యక్తులను లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాడు.ఇంటర్నెట్ ఆఫ్ ఖిలాఫత్ అంటే ఐఓకే పేరుతో పనిచేస్తున్న పాకిస్తాన్ సైబర్ సైన్యం, భారత సైన్యంపై సైబర్ దాడి చేయడానికి ప్రయత్నించింది. భారత్ సైబర్ టీమ్ అప్రమత్తంగా వ్యవహరించడంపై ప్రయత్నం విఫలమైంది. హ్యాకర్లు కీలకమైన వెబ్‌సైట్‌లను లక్ష్యంగా చేసుకొని ఆన్‌లైన్ సేవలకు అంతరాయం కలిగించేందుకు, వ్యక్తిగత సమాచారాన్ని పొందేందుకు ప్రయత్నించారు. భారత్ మల్టీలెవల్ సెక్యూరిటీ సిస్టమ్ కారణంగా రియల్ టైమ్‌లోనే దాడులను గుర్తించి అప్రమత్తమయ్యారు. శ్రీనగర్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ (%బూబూ%), ఆర్మీ వెల్ఫేర్ హౌసింగ్ ఆర్గనైజేషన్ (%బూఔబూ%) డేటాబేస్‌లోకి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్లేస్‌మెంట్ ఆర్గనైజేషన్ పోర్టల్‌ని హ్యాక్ చేసేందుకు ప్రయత్నాలు జరగ్గా.. జాతీయ నెట్‌వర్క్‌అభేద్యంగా హ్యాకింగ్ వీలుకాలేదు

## తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పలు చోట్ల వర్షం కురుస్తోంది. మరికొన్ని చోట్ల వడగండ్లు పడుతున్నాయి. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, రాబోయే మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయన హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే, నాలుగు రోజుల పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని.. ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ కేంద్రం.కాగా రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదు కాగా, నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నది. రాష్ట్రంలో మే 5వరకు పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అకడకడ ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నదని వెల్లడించింది.

## పదో తరగతి ఫలితాల్లో లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థుల ర్యాంకుల సునామి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, ర్యాంకుల సునామిని సృష్టించారు. ఈ పాఠశాలకి చెందిన విద్యార్థిని సూరినేని ఇందు 588 మార్కులు సాధించి కోరుట్ల పట్టణంలో ప్రథమ స్థానం తోపాటు రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించడం విశేషం.

సూరినేని ఇందు తో పాటు, పాఠశాలలోని ఇతర విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఫరాజ్ అహ్మద్ సిద్ధికి 571 మార్కులు,దొంతుల మాల్య వర్షిత 569 మార్కులు,మదిహా సయాద్ 564 మార్కులు,ముక్కెర అక్షయ 558 మార్కులు,జోనా ఫలక్ 553 మార్కులు,జవాయి సాహితి 550 మార్కులు,ఇటువంటి ఫలితాలతో, 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య ఏడుగురికి చేరింది.లిటిల్ జీనియస్ హై స్కూల్ నుండి 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, 90 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా 100% ఫలితాలు నమోదు చేశారు. అందులో 48 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులు (శాతం: 53.3%) సాధించటం గర్వకారణం.

ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను మరియు దీనికి కారకులైన ఉపాధ్యాయులను మరియు వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరెస్పాండెంట్ బండి మహాదేవ్, హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, డైరెక్టర్ కొత్త రాజు,అకాడమిక్ అడ్వైసర్ కటుకం శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్య రాణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి కాలనీ బాధితులను పరామర్శించిన అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:**అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల ప్రమాదానికి గురైన గుడిసెలను ఈరోజు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్లారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని...అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని అయన హామీ ఇచ్చారు.

## తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.దో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా ? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు.

**సిబిఎస్ఇ తరహాలో మెమోలు**

ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. గురుకులాల్లో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. గత ఏడాదితో పోలిస్తే 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదు అయ్యింది. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ సారి కూడా బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలుర కంటే బాలిలు 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అలాగే రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. టెన్త్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా 99.29 శాతంతో ప్రథమ స్థానంలో ఉండగా.. వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది. దీంతో ఈ పరీక్ష ఫలితాలు ఈరోజు విడుదల చేశారు.ద్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

# రేపు అమరావతికి ప్రధాని మోడీ

### లక్ష కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఏపీ పర్యటనకు రానున్నారు. ఎల్లుండి అమరావతికి రానున్న ప్రధాని మోదీ పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపన చేయనున్నారు. అందుకు సంబంధిన వివరాలుఇలా ఉన్నాయి. అమరావతి పునఃప్రారంభ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దాదాపు రూ.49,040 కోట్ల అమరావతి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయనున్నాని అధికారులు తెలిపారు. ఏపీలో శాశ్వత సచివాలయం, రాష్ట్ర అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. వాటితో పాటు రాష్ట్ర ఎమ్మెల్యేలు, మంత్రుల గృహ సముదాయాలకు సైతం ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఆలిండియా సర్వీసెస్ అధికారుల నివాస సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. దాదాపు రూ.57,962 కోట్ల కేంద్ర ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్నారు. నాగాయలంకలో మిసైల్ టెస్ట్ రేంజ్‌కుశంకుస్థాపన చేయడంతో పాటు విశాఖలో యూనిటీ మాల్‌కు శంకుస్థాపన, రూ.3,680 కోట్ల నేషనల్ హైవే పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. వీటితో పాటు గుంటూరు%-%గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులోభాగంగా ఖాజీపేట%-% విజయవాడ మార్గంలో మూడో లైన్ ప్రారంభించనున్నారు. ప్రధాన మోదీ అమరావతికి వచ్చేస్తున్నారు. మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చెయ్యబోతున్నారు. ఈ సందర్భంగా విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి తెచ్చారు ఏపీ పోలీసులు. ఎవరు ఏ రూట్‌లో వెళ్ళాలి అనే అంశంపై ఏపీ డీజీపీ కార్యాలయం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రధాని మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్

– ప్రధాని 2వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.

అక్కడి నుంచి హెలికాప్టర్ లో అమరావతిలోని హెలిప్యాడ్‌కు ఆయన చేరతారు. మొదట అనుకున్నా పహల్గాం ఉగ్రదాడి కారణంగా రోడ్డు షో రద్దు చేశారు.

3.45 గంటల నుంచి 4 వరకు అమరావతి పెవిలియన్ ప్రధాని మోదీ సందర్శిస్తారు.

సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుంది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చేసి అనంతరం సభలో పాల్గొంటారు.

5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.

5.20కి గన్నవరం నుంచి బయల్దేరి ప్రధాని మోదీ ఢిల్లీ వెళతారు.

మే 2 న విజయవాడపై నుంచి వెళ్లే వాహనాల దారి మళ్ళింపు ఇలా..!

ప్రధాని పర్యటన నేపథ్యంలో మే 2, 2025న ఉదయం 5:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులోకి వస్తాయి.

ట్రాఫిక్ మళ్లింపులు

1. చెన్నై వైపు నుంచి విశాఖకు విజయవాడ మీదుగా, ఇబ్రహీంపట్నం, నందిగామ వైపు వెళ్లే భారీ గూడ్స్ వాహనాలని దారిమళ్లిస్తారు. వీటని త్రోవగుంట నుంచి చీరాల- బాపట్ల, రేపల్లె – అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపునకు మళ్లిస్తారు. విశాఖపట్నం నుంచి చెన్నైవైపు వాహనాలు కూడా అలానే వస్తాయి.

2. చిలకలూరిపేట వైపు నుంచి విశాఖవెళ్ళే వాహనాలను చిలకలూరిపేట నుంచి %దీంN%-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు నుంచి పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ %-% హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు.

3. చెన్నై నుంచి విశాఖ వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుంచి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాంద్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన మీదుగా అవనిగడ్డ,

పామర్రు, గుడివాడ- హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు.

4. గుంటూరు నుంచి విశాఖ వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుముడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు, గుడివాడ – హనుమాన్ జంక్షన్ మీదుగా

**విశాఖ వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు**

5. గన్నవరం వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు ఆగిరిపల్లి – శోభనాపురం గణపవరం మీదుగా వెళ్లాలి. మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా దారి మళ్లిస్తున్నారు.

6. విశాఖ సిటీ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు, మైలవరం జి. కొండూరు, ఇబ్రహీంపట్నం వైపు వెళ్లాలి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వచ్చే వాహనాలు కూడా ఇదే రూట్ లో వెళ్తాయి.

# దళిత బంధు ఇవ్వకుంటే కాళేశ్వరం నుండి పాదయాత్ర




**దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి**

**దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో కాళేశ్వరం నుండి 100 డబ్బులతో హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని మంథని నియోజకవర్గ దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దెల శంకర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రెండవ విడత దళిత బంధు 1100 మందికి మంజూరు చేసి కలెక్టర్ ఎంపిక చేశారన్నారు. ఎంపికైన దళితులకు గత ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసి కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని వీటిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ద్వారా హుజురాబాద్ మిగతా జిల్లాల్లో రెండో విడత కింద ఫేజింగ్లో ఉన్న అమౌంట్ ను లబ్ధిదారులకు జమ చేయాలని జీవో జారీ చేసినప్పటికీ మంథని నియోజకవర్గంలో దళితులకు దళిత బంధు నిధులు విడుదల చేయడం లేదని వారు ఆరోపించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించామని పార్టీలకతీతంగా దళితులను లక్షాధికారులను చేసేందుకు దళిత బంధు నిధులు విడుదల చేయాలని వారు కోరారు. రెండో విడత లబ్ధిదారులుగా సెలెక్ట్ అయినా లబ్ధిదారులకు స్థానిక సంస్థల ఎన్నికలలోపు నిధులు విడుదల చేయాలని ఈ ప్రక్రియలు వేగవంతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండో విడత లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఈడి అకౌంట్లో ఉన్న డబ్బులను మా అకౌంట్లో వెంటనే వేయాలని ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేని పక్షంలో కాళేశ్వరం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి ఉపాధ్యక్షులు ఆర్ల స్వామి, డివిజన్ నాయకులు పోయిల తిరుపతి, డివిజన్ నాయకులు గద్దం లక్ష్మీనారాయణ, జూల రమేష్ తదితరులు పాల్గొన్నారు.